


పోస్టల్ బ్యాలెట్‌కు ఇక మూడు రోజులే గడువు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 20 ఏప్రిల్, 2024 | పేజీలు : 6

# వ్యయ ఖర్చుల లెక్కలు పకడ్బందీగా ఉండాలి

**సరిహద్దుల్లో నిరంతర తనిఖీలు చేపట్టాలి**
**భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సాయన్‌దే బర్మ**



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్ :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వ్యయ పరిశీలన పకడ్బందీగా చేపట్టాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సాయన్ దేబర్మ సూచించారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని తుంగతుర్తి, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిఎస్‌టి, వివిటి, జిఎస్‌టి, సహాయ వ్యయ పరిశీలకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల్లో అకౌంటింగ్ విధానం, సీజర్, జీఎస్టీ, ఎక్సైజ్ కేసులు అధికంగా నమోదు చేయాలని సూచించారు. సరిహద్దు చెక్ పోస్టులలో నియమించిన బృందాలు నిరంతరం నిఘా ఉంచి ప్రతి వాహనం కూడా తనిఖీ చేపట్టాలని సూచించారు. పెయిట్ ఐటమ్స్‌కు రేట్ ప్రకారం ఖర్చు వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని అలాగే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని లేని యెడల ఖర్చు వ్యయాన్ని జమ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో ఆరు మండలాలలో గల 213 పోలింగ్ కేంద్రాలలో 2,59,096 మంది ఓటర్లు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్నారని అన్నారు. అదే విధంగా జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో గల ఆరుమండలాలలో 31 సమస్యాత్మక ప్రాంతాలలో 39 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు.తుంగతుర్తి నియోజకవర్గంలోని సర్వీస్ ఓటర్లు 139, ఎన్ఆర్ఐ ఓటర్లు 8, వికలాంగుల ఓటర్లు 3797 మంది ఉన్నారని వివరించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో నియమించిన బృందాలు తనిఖీలు చేపట్టి నగదు, బంగారం, ఇతర వస్తువులు సీజ్ చేస్తున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ తుంగతుర్తి పరిధిలో మూడు చెక్ పోస్టులు ఉన్నాయని 22 రూట్స్‌గా విభజించి గట్టి నిఘా ఉంచామని ఇప్పటి వరకు రూ.25లక్షలు, 31లక్షల విలువ గల లిక్కర్, 663 లీటర్లు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలో గట్టి నిఘా పెంచామని అలాగే రెండు కేంద్ర బలగాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా నకిరేకల్ ఏఆర్‌వో పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని నకిరేకల్ సెగ్మెంట్ పరిధిలో అన్ని బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని అన్నారు.సమస్యాత్మక ప్రాంతాలపై గట్టి నిఘా ఉంచామని ఎన్నికల సిబ్బందికి, అధికారులకు ఫారం 12 డి అందచేశామని తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, డిజిటల్ బ్యాకింగ్ ట్రాన్సక్షన్స్ సెంటర్, ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూంలను జిల్లా కలెక్టర్‌తో కలసి పరిశీలించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక,బిఎస్.లత,ట్రైనీ ఐపిఎస్ రాజేష్‌మీనా,అదనపు ఎస్‌పి నాగేశ్వరరావు, ఎల్‌డిఎం బాలాజీ, ఎంసిసి నోడల్ అధికారి సతీష్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి పద్మ,తహసీల్దార్‌లు, బ్యాంకు అధికారులు, పోస్టల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు జూన్ లోపు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**



**ప్రజాపక్షం/తుంగతుర్తి(అర్వపల్లి) తిరుమలగిరి:** అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పనులను జూన్ కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి మండలాల్లో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి మౌళిక వసతులు, చిన్న, చిన్న మరమ్మతులనుచేపట్టి పూర్తి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. తిరుమలగిరి మండలంలో 25 పనులు మంజూరు కాగా 17 పనులు గ్రౌండ్ చేశారని మిగతా మంజూరైన పనులు త్వరగా గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. తిరుమలగిరిలోని నెల్లిబండతండా గ్రామంలోని పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని పిఎస్ నెంబర్ 321 ను పరిశీలించారు. జిల్లాలోని ఆదర్శ పాఠశాలలో విద్యుత్ బిల్లుల కోసం నిధులు మబంజూరు చేసినట్లు, ప్రధానోపాధ్యాయులు వెంటనే బిల్లుల చెల్లింపు చేసి నిరంతరంగా విద్యుత్ ఉండేటట్లుగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం తహసీల్దార్ శ్రీనివాస్, కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, ఎంపీడీవో లాజర్, ఎంఇవో శాంతయ్య, ఎఈ రంగారావు, ప్రధానోపాధ్యాయుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి ఇంజినీరింగ్ లోపాలను సవరించాలి

**గ్రామాల్లో సర్వీస్‌రోడ్లు పూర్తి చేయాలి**
**జంక్షన్, గ్రామాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి**
**ఎస్పీ రాహుల్‌హెగ్డే**



**ప్రజాపక్షం/సూర్యాపేట :** జాతీయ రహదారి వెంట ఉన్న ఇంజనీరింగ్ లోపాలను జిఎంఆర్ అధికారులు వెంటనే సవరించాలని, గ్రామాల్లో మిగిలి ఉన్నసర్వీస్‌రోడ్లను వెంటనే పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శుక్రవారం జాతీయరహదారి 65 అధికారులతో రోడ్డు భద్రత సంస్థ, జిఎంఆర్ సంస్థ, జాతీయరహదారి 65 కలిగిన సర్కిల్ ఇన్స్పెక్టర్స్, ఎస్ఐ లతో నిర్వహించిన రోడ్డు భద్రత సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 80 కిలో మీటర్లు విస్తరించి ఉన్నదని, ఈ మార్గం వాణిజ్య, రవాణ పరంగా,ఇతర రాష్ట్రాలను కలుపుతూ పండుగల సమయంలో హైదరాబాద్ విజయవాడ ప్రయాణాలు, దురాజ్‌పల్లి జాతర, గ్రామాల్లో వ్యవసాయ పనులు ఇలా నిత్యం రద్దీగా ఉంటుందని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి చాల మంది మృత్యువాత పడుతున్నారని, అనేక మంది వికలాంగులుగా మారారని, జాతీయ రహదారి వెంట ఉన్న లోపాలను గుర్తించామని అన్నారు. ఇంజనీరింగ్ లోపాలు ఉన్నాయి, ఎక్కడ పడితే అక్కడ రోడ్డు మధ్య మార్గంలో రోడ్డు మార్గం తెరిచారు. గ్రామాల నుండి వచ్చే లింకు రోడ్లు చాల ప్రమాదకరంగా ఉన్నాయి. సర్వీస్‌రోడ్లు పూర్తిగా కాలేదని, గ్రామాల వద్ద సూచిక బోర్డులపై అవగాహన లోపం ఉన్నదని, చాల గ్రామాల జంక్షన్ వద్ద, ఫ్లైఓవర్ అవసరం ఉన్నదని, పాసెజ్ హైట్ కూడా తక్కువగా ఉండటం వల్ల పెద్ద వాహనాలు వెళ్లడం లేదని, జాతీయ రహదారి వెంట సరైన లెవల్ లేవని, అవసరమైన చోట సన్‌బోర్డు ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్ తక్కువగా ఉన్నదని అన్నారు. వీటిని జాతీయరహదారి అధికారులు, జిఎంఆర్ అధికారులు సమన్వయంతో పనిచేసి లోపాలను త్వరగా సవరించడానికి కృషి చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో అందరు సమన్వయంతో పని చేసి లోపాలను సవరించి రోడ్డు నియమ, నిబంధనలపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించాలని కోరారు. సరికొత్త ప్రణాళికతో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని సూచించారు. మరణాలు సంభవించకుండా చూడాలని, ప్రజలు, వాహనదారులు ప్యాసెజ్‌లను, అండర్ పాస్ లను క్రమంగా వినియోగించుకోవాలని, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు రోడ్డు దాటించ వద్దని సూచించారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడపకుండా చూసుకోవాలని కోరారు. జాతీయరహదారి అధికారుల, జిఎంఆర్ అధికారులు మాట్లాడుతూ జాతీయ రహదారిపై ఇప్పటికే చాల జంక్షన్ బ్లాక్ పాట్స్ వద్ద ఇంజనీరింగ్ లోపాలను సవరిస్తున్నామని, ప్యాసెజ్‌లు, సర్వీస్‌రోడ్లు, ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో అన్ని లోపాలను సవరిస్తామని, సెంట్రల్ లైటింగ్ పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ట్రైనింగ్ ఐపిఎస్ రాజేష్‌మీనా, ఎన్‌హెచ్ 65 మేనేజర్ రాజేష్ శ్యామ్ సైని, జనరల్ మేనేజర్ శ్రీకాంత్, జిఎంఆర్ అధికారులు మాల్యాద్రినాయుడు, నాగకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీరరాఘవులు, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ జితేందర్‌రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, రంజిత్‌రెడ్డి, రాము, చివ్వెంల, మునగాల, కోదాడ ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని నియమించాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు వెంకట్



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఎ



ప్రజాపక్షం/ రామన్నపేట : మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన వంగాల రాజు ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం మృతుని నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం అందచేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు రాజిరెడ్డి, ఎంపీటీసీ ఎండీ.రేహాన్, మందడి రవీందర్‌రెడ్డి, పున్నా జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న భక్తులు

ప్రజాపక్షం/నేరేడుచర్ల : పట్టణంలో నూతనంగా శ్రీ కోదండరామాలయంలో మూడు రోజుల పాటు జరిగే ప్రతిష్ఠాపన మహోత్సవాలలో భాగంగా మొదటిరోజు శుక్రవారం అంగరంగవైభవంగాఅత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభ మయ్యాయి.వేదపండితులు ఉప్పల ఫణీంద్రశర్మ,అర్చకులు నెమ్మాని వెంకటరమణమూర్తిల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యా వావాచనం,ఋత్విక్‌వరణం దీక్షాధారణ, పంచగవ్యప్రాసన,గోపూజ,నవగ్రహ ఆవాహన,యాగశాల ప్రవేశం, బ్రహ్మ కలశ స్థాపన,నీరాజనమంత్రపుష్పములు వంటి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ అనంతరం సాయంత్రం సమయంలో మేళతాళాల నడుమ సాంప్రదాయబద్ధంగా దేవతామూర్తుల విగ్రహాలకు జలాధివాసం క్రతువు పూర్తి చేశారు. పలువురు దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఎప్పటికప్పుడు వీక్షించేలా సిటికేబుల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు.ప్రతిష్ఠాపనమహోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద ఆలయ కమిటీ వారు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడంతో భక్తులు ప్రశాంత వాతావరణంలో తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## శ్రీరామనామ లిఖిత అక్షింతల అందచేత

ప్రజాపక్షం/నేరేడుచర్ల : పట్టణంలోని నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామాలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలలో భాగంగా ఈ నెల 21న నిర్వహించే శాంతి కళ్యాణ మహోత్సవానికి శ్రీరామనామ లిఖిత అక్షింతలను శుక్రవారం పాల్వాయి రమేష్ దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీరామ భక్తురాలు చలువాది మల్లి విష్ణు వందన భగవంతునిపై మక్కువతో సూక్ష్మ కళతో బియ్యంపు గింజలపై శ్రీరామ, శ్రీరామ నామాలను లిఖించి రమేష్ దంపతుల ద్వారా అందచేశారు. విష్ణువందన 2016 నుండి 7లక్షల పై చిలుకు బియ్యంపు గింజలపై శ్రీరామ నామాలు లిఖించి భద్రాద్రి రామయ్య కళ్యాణోత్సవంలో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలోని అనేక దేవాలయాలలో శ్రీరామ కళ్యాణ వేడుకలకు బియ్యపు గింజలను అందచేశారు.పట్టణంలో జరుగుతున్న శ్రీ కోదండరామాలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలలో జరిగే శాంతి కళ్యాణానికి కూడా తనవంతుగా భక్తిశ్రద్ధలు చాటేందుకు శ్రీరామనామ లిఖిత బియ్యపు గింజలను అందచేశారు.

## యరగండ్లపల్లిలో కాంగ్రెస్‌లో చేరికలు



ప్రజాపక్షం/మర్రిగూడ : మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు భోనగిరి పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి యరగండ్లపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు పులిమామిడి నరసింహారెడ్డి, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి అందుగుల ముత్యాలు, మాజీ సర్పంచ్ మాదెం శాంతమ్మ వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ గార్లపాటి యాదయ్య, మాజీ వార్డ్ మెంబర్ నిమ్మరసు రమేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు 50 మందికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# సంక్షేమ హాస్టళ్లపై ప్రభుత్వం దృష్టి సారించాలి



ప్రజాపక్షం / మిర్యాలగూడ : సంక్షేమ హాస్టళ్లల్లో, గురుకులాల్లో నిబంధనలను అమలవుతున్నాయో లేదోనన్న ప్రభుత్వం దృష్టి సారించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థి మరణించిన ఘటన మరవకముందే సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలంలోని చిల్లెపల్లి పరిధిలోగల బీసీ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరమన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, అత్తెసరు సరుకులతో ఆహారాన్ని వండి పెడుతూ విద్యార్థుల పర్యవేక్షణను గాలికి వదిలేయడం వల్లే అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు.

## 'చామల' గెలుపుకు కృషి చేయాలి : ఎంఎల్ఎ



ప్రజాపక్షం/చిట్యాల : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి గెలిపించాలని నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పిలుపునిచ్చారు. మున్సిపాలిటి కేంద్రంలో శుక్రవారం జరిగిన చిట్యాల పట్టణ, మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అమలు చేసిన గ్యారెంటీ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని సూచించారు. కేంద్రంలోకి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. సమాజంలో మతచిచ్చును రేపుతూ బిజెపి ఎన్నికల రంగంలోకి దిగిందని, సమాజానికి బిజెపిని దూరం పెట్టడం చాలా అవసరమన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని, కాబట్టి రాష్ట్రంలోని ప్రతి అభ్యర్థి గెలుపు ప్రధానమని వీరేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, జిల్లా నాయకులు పోకల దేవదాసు, కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, పార్టీ మండల, పట్టణ శాఖల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మ, జడల చినమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/నేరేడుచర్ల : మే 1వ తేదీన నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని అన్ని గ్రామాలలో సిపిఐ,ఏఐటియూసి ఆధ్వర్యంలో జరిగే మేడేను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్‌లో సిపిఐ అనుబంధ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ కార్మిక దినోత్సవమైన 138వ మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని,29 కార్మిక చట్టాల పునరుద్ధరణకై రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఓడించి దేశ రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కార్మికవర్గమంతా కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.76 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో పౌర ప్రజాస్వామ్యపాలన అంతమైపోయి పెట్టుబడిదారి విధానం కొనసాగు తున్నదన్నారు.కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 రద్దు చేశారని పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిందని, రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వం మూడు వ్యతిరేక చట్టాలు, విద్యుత్ బిల్లులను బలవంతంగా రైతులు,ప్రజలపై రుద్దే ప్రయత్నం చేసిందన్నారు.13 నెలల పాటు చలిని లెక్కచేయకుండా రైతులు కొనసాగించిన పోరాటానికి తలొగ్గిన మోదీ మోకాళ్లపై కూర్చొని క్షమాపణ కోరుతూ రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.కార్యక్రమంలో సిపిఐ పట్టణ,మండల కార్యదర్శులు కత్తి శ్రీనివాసరెడ్డి, యల్లబోయిన సింహాద్రి, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజాపక్షం/గుండాల ; యాదాద్రి భువనగిరి జిల్లా సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై మరణించిన ఆరవ తరగతి విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దం వీరస్వామి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలో ఆహారానికి సంబంధించి వస్తువులపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని ప్రశాంత్ కుటుంబానికి కోటి పరిహారం, బాధితులకు 10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో తరుచుగా ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయని ప్రభుత్వం దీనిపై స్పందించడం లేదని ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. తక్షణమే ప్రశాంత్ కుటుంబాన్ని ఆదుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి మరియు సాంఘీక సంక్షేమ మంత్రి లేకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆయన అన్నారు.

## చిన్నతనం నుండే పరీక్షలలో నైపుణ్యం సంపాదించాలి

ప్రజాపక్షం/మునగాల : విద్యార్థులు చిన్నతనంనుండే చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మునగాల ఎవిఎస్ఐ శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం సాయి గాయత్రి విద్యాలయంలో ఇటీవల అబాకస్‌పై నిర్వహించిన పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన షీల్డ్ తో పాటు మెడల్స్ లను అందజేసిమాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చాటి పోటీలకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ తరగతి గదిలో పాఠ్యాంశానికి సంబంధించిన పుస్తకాలే కాకుండా అబాకస్, వేదిక్‌మాస్, ప్రాబ్లం సాల్వింగ్, రీజనింగ్ లాంటి వాటిలో విద్యార్థులు నైపుణ్యత సాధిస్తే వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకుంటారని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేస్తే పిల్లల భవిష్యత్ బంగారు భవిష్యత్‌గా ఉంటుందన్నారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో ఎఎస్ఐ శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రణబోతు ప్రభాకర్‌రెడ్డి, గోపాలరావు, అంజయ్య, మమత, భార్గవి, యూనిస్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్

ప్రజాపక్షం/ మునుగోడు : మునుగోడు మండలంలోని మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న చోళ్లేడు మాజీ సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు సింగారం మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్ మునుగోడు మాజీ ఉపసర్పంచ్ పందుల పవిత్ర శ్రీను శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కొత్త పాత తేడా లేకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులుబొల్ల వెంకన్న,మేకల మల్లయ్య,పందుల సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

ప్రజాపక్షం/నార్కట్ పల్లి : మే నెలలో జరగబోయే ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనిచేయాలని నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం స్థానిక శబరి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలలో 40 వేల పైచిలుకు మెజారిటీతో నన్ను గెలిపించిన కార్యకర్తలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ, అదే స్ఫూర్తితో, అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికలలో చామల కిరణ్ కుమార్ రెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షుడు భరత్, ఎంపీటీసీ సభ్యులు పాశం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దులో లక్ష రూపాయల నగదు పట్టివేత

ప్రజాపక్షం/తిరుమలగిరి : మున్సిపాలిటి పరిధిలోని ఈదులపర్రే తండా వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు ఎన్నికల చెక్‌పోస్టు వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షరూపాయల నగదును తీసుకవెళ్తున్న వ్యక్తి నుండి స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జనగామ జిల్లాకు చెందిన మాచర్ల గోపికృష్ణ తన వ్యక్తిగత పనులపై జనగామ నుండి తొర్రూరు వెళ్తుండగా ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద అధికారులు తనిఖీ చేయగా అతని వద్ద లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని తెలిపారు. ఎవరైనా ఆధారాలు లేకుండా నగదు తరలించవద్దని ఆయన అన్నారు.

## అంగన్వాడీలో ఇసిసిఇ డే కార్యక్రమం



**ప్రజాపక్షం/చండూరు** : చండూరు మున్సిపాలిటీలోని ఒకటి,రెండు,ఆరవ అంగన్వాడీ సెంటర్లలో ఈసిసిఈ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాత పాల్గొని మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు బాల్యరంబ దశ విద్య ప్రోగ్రెస్ కార్డు ప్రాముఖ్యతను పిల్లల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. .బాల్యరంబ దశలో విద్య ద్వార పిల్లల అభివృద్ధి నైపుణ్యాలు గుర్తించి వారికి ప్రతి 3 నెలలకు ఒకసారి అభివృద్ధి గుర్తించడం జరుగుతుంది. పిల్లలు నేర్చుకున్న నైపుణ్యాలను తల్లిదండ్రుల ముందర ప్రదర్శించడం ,పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించడం ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించడం జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, కేదారి,జగదీశ్వరి ఆయాలు మునిషా, సంధ్య,సరస్వతి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చేనేత సెల్ జిల్లా కన్వీనర్ ఎంపిక

**ప్రజాపక్షం/చండూరు** : భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా చేనేత సెల్ జిల్లా కన్వీనర్గా గట్టుప్పల మండల కేంద్రానికి చెందిన వర్కాల శ్రీనివాస్ , కో కన్వీనర్గా చర్లపల్లి గ్రామానికి చెందిన కటకం శ్రీధర్ నియమితులైయ్యారు. శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్రెడ్డి చేతుల మీదుగా తమ నియామక పత్రంను అందుకున్నారు. చేనేత కార్మికుల సమస్యలపై పోరాడి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్సింహ్మారెడ్డి, చేనేత సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మిర్యాల వెంకటేశం, నల్లగొండ పార్లమెంట్ జిల్లా కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ ,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి నకిరెకంటి లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 2లక్షల మెజార్టీతో కాంగ్రెస్ విజయం ఖాయం

**ప్రజాపక్షం/చండూరు** : కాంగ్రేస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్రెడ్డి 2లక్షల భారీ మెజార్టీతో గెలువడం ఖాయం అని ఎస్సి సెల్ నల్లగొండ జిల్లా ఇంచార్జీ కురుపాటి గణేష్ అన్నారు. శుక్రవారం ఆయన చండూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులకు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని మాదిగలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రేస్ కూటమి అధికారంలోకి వచ్చి ప్రధానిగా రాహుల్ గాంధీ కావాలనేది దేశ ప్రజల ఆకాంక్ష అని అన్నారు. దేశంలోని ప్రతి మాదిగ బిడ్డ కాంగ్రేస్ పార్టీకి అండగా ఉండాలని అన్నారు. భువనగిరిలో కాంగ్రేస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు నల్లేరుపై నడకు అని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/అనంతగిరి** : కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి తమ నాయకులు తమ పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం రాత్రి కోదాడలో జరిగిన నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ ప్రచార సభలో సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు,ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, సీనియర్ నాయుకలు కనగాల లక్ష్మయ్యలు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఆమె పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామ న్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య, మర్రి సంతోష్,గాదె రామారావు, ఉయ్యాల వీరయ్యగౌడ్, కాంగ్రెస్ గ్రామ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడొద్దు : ఎంఎల్ఎ



**ప్రజాపక్షం /ఆలేరు** : పిఎసిఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులు అధైర్య పడవద్దని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పిఎసిఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సంబంధిత కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంట్రా నిర్వహించి వెంటనే లారీలతో లోడ్ చేయాలని ఆదేశించారు. వెంటనే కలెక్టర్ హనుమంతు జెండాగే సమస్య పరిష్కరించి కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలను పంపించి లోడు చేసే విధంగా చూశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అశోక్, ప్రధాన కార్యదర్శి చాడ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, మాజీ వార్డు సభ్యులు అమృతంచ బాలరాజు, యూత్ అధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు.

## 21న భువనగిరికి సిఎం రేవంత్ రాక : ఎంఎల్ఎ కుంభం



**ప్రజాపక్షం/భువనగిరి** : ఈనెల 21వ తేదీన భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ సందర్భంగా భువనగిరి పట్టణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని భువనగిరి పట్టణం, భువనగిరి మండలం, వలిగొండ, బీబీనగర్, భూదాన్ పోచంపల్లికీ చెందిన ముఖ్య నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ వేస్తున్నారని తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి తరపున నామినేషన్ వేసేందుకు మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇంన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్ వస్తున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ ర్యాలీలో భాగంగా భువనగిరి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుండి సాయిబాబా టెంపుల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు చెప్పారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ లో ప్రసంగిస్తారని తెలిపారు. ఈనేల 21వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు ప్రతి నియోజకవర్గానికి నుంచి పదివేల మంది జనాభాతో ఆలేరు 20 వేలు భువనగిరి నుంచి 30 వేల జనాభాను తరలించేందుకు పార్టీ నేతలు, నాయకులు ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో నుంచి స్వచ్ఛందంగా తరలించేందుకు ముందుకు సాగాలని ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మూడోసారి బిజెపి గెలిస్తే రాజ్యాంగమే మారుస్తారు



**ప్రజాపక్ష భువనగిరి** : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి పార్లమెంటు ఎంపీ సీపీఎం పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ వేశారు. అనంతరం భువనగిరి పట్టణంలో ఉన్న రైల్వే స్టేషన్ నుండి ఏఆర్ గార్డెన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. సభ ర్యాలీ అనంతరంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీసభ్యులు చెరిపెల్లి సీతారాముల అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సభ ను ఉద్దేశించి ముఖ్య అతిథులుగా హాజరైన పార్టీ పొలిటిబిలో సభ్యులు బివి రాఘవులు గారు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదాన్ని మనుధర్మాన్ని ముందుకు తీసుకొస్తూ రాజ్యాంగాన్ని మార్చడానికి చూస్తున్నదని ప్రజల పైన భారాలు మోపుతున్నదని ప్రజలందరూ కూడా అప్రమత్తమై ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఎస్ వీరయ్య , చుక్కారాములు పి జ్యోతి జాన్ వెస్లీ పాలుడుగు భాస్కర్ , డీజే నర్సింగ్ రావు మల్లు లక్ష్మి పోతినేని సుదర్శన్ ఎండి అబ్బాస్ తీగల సాగర్ పాల్గొన్నారు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ తుమ్మల వీరారెడ్డి నారీ ఐలయ్య పైల్ల ఆశయ బుర్రు ప్రసాద్ వెంకట రాములు బట్టి పల్లి అనురాధ అరుణ జ్యోతి విజయలక్ష్మి ఎస్ రమా జగదీష్ నాయకులు డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకశం పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆనందు నరసింహ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు దోనూరి నర్సిరెడ్డి కల్లూరి మల్లేశం దాసరి పాండు మేక అశోక్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ ఎన్ని పాషా దయ్యాల నరసింహ సిరికొండ స్వామి బబ్బులు పోశెట్టి గడ్డం వెంకశం జయ రాములు ముద్దపురం రాజు యాదిరెడ్డి శ్రీనివాస చారి బండారి నరసింహ గంగాదేవి సైదులు ఎండి ఇక్బాల్ వెంకట నరసింహ బొడ్డుపల్లి వెంకశం మండల కార్యదర్శులు గాడి శ్రీనివాసు మండల కార్యదర్శి పాల్గొన్నారు.

## డిపోను అగ్రస్థానంలో ఉంచాలి

**ప్రజాపక్షం/కోదాడ** : లక్షే లక్ష్యంలో కోదాడ డిపోను రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉంచాలని డిపో మేనేజర్ హర్ష అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు.ప్రతి రోజు అదనంగా లక్ష ఆదాయం పొందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ ఛాలెంజ్ ఉగాది 2024 నుండి 2025 ఉగాది వరకు వుంటుందన్నారు.అనంతరం ఛాలెంజ్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, రాజేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యయ పరిశీలకులకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/నల్లగొండ** : లోక సభ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా జిల్లాకు నియమించబడిన ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ నల్లగొండకు వచ్చిన సందర్భంగా పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన తన చాంబర్లో పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రారంభమైన లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను, వివిధ రకాల ఫారాలు, డిపాజిట్ , తదితర అంశాలపై చర్చించారు. అంతకుముందు రిటర్నింగ్ అధికారి చాంబర్లో ఎన్నికల పరిశీలకులు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ ,డిప్యూటీ ఆర్ఓ నటరాజ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవికుమార్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మితో నామినేషన్ల కార్యక్రమాన్ని పరిశీలించారు.

## శిలామూర్తుల ప్రతిష్టాపన మహోత్సవం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : పట్టణంలోని పెద్దబండ, గొల్లగూడ 20వ వార్డు నందు శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి వార్ల శిలామూర్తుల ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఆదిత్య శర్మ,నిర్వహణలో గోపూజ వేద స్వస్తి విగ్నేశ్వర పూజ, పుణ్య వాహచనం, నీరాజన మంత్రపుష్పములు నవగ్రహ సర్వతో భద్ర మంటపరాధన నీరాజనం మంత్రపుష్పములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోగుల శ్రీనివాస్ యాదవ్, దేవాలయ చైర్మన్ నోముల యాదయ్య, మన్నెశంకర్, సలీం, అల్లి సుభాష్ యాదవ్, కొత్త అశోక్, చిన్న, సైదులు, శంకర్, సాయి, భక్తులు పాల్గొన్నారు.

## డిండి నీటితో లింగాల చెరువు నింపాలి

**ప్రజాపక్షం/డిండి;** డిండి ప్రాజెక్టు నీటితో మండలంలోని సింగరాజుపల్లి గ్రామ పరిధిలోని లింగాల చెరువును నింపాలని ఆ గ్రామ ప్రజలు అధికారులను కోరారు. ఈమేరకు శుక్రవారం చెరువుకు సంబందించిన కాల్వను జేసిబి సహాయంతో మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎలిమినేటి హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ జంతుక వెంకటయ్య, రైతులు ఎలిమినేటి బాలయ్య, గుండ్లపల్లి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనానికి మద్దోజు సుధీర్ బాబు ఎంపిక



**ప్రజాపక్షం/చండూరు** : చండూరు సాహితీ మేఖల సభ్యులు, తెలుగు భాషోపాధ్యాయుడు మద్దోజు సుధీర్ బాబు రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనానికి ఎంపికయ్యారు. తెలంగాణ కవుల సంఘం ,కళాసూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న రవీంద్రభారతిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనానికి సుధీర్ బాబు రచించిన ధర్మగంట అనే కవిత ఎంపికయింది. కవిత చదివి వినిపించడానికి సంస్థల నిర్వాహకులు సుతారపు వెంకటరమణ, అనుముల ప్రభకరాచారి ల నుండి ఆహ్వానం అదింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, ప్రముఖ సాహితివేత్తలు కొలకలూరి ఇనాక్, సుధామ,విహారి, గిరిజా మనోహర్ బాబు తదితరులు అతిథులుగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సుధీర్ బాబును అభినందించారు.

## వరి కొనుగోలు కేంద్రాల సందర్శన



**ప్రజాపక్షం /మోటకొండూర్ :** నాన్యమైన వడ్లు తెచ్చి మద్దతు ధర తీసుకోవాలని మోటకొండూరు మండల వ్యవసాయ అధికారి సుజాత తెలిపారు. ఆమే శుక్రవారం మోటకొండూరు మండలంలోని మోటకొండూరు, అమ్మనబోలులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమే కొనుగోలు కేంద్రాలలో ఉన్న రికార్డులను పరిశీలించి ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా కొనుగోలు ప్రక్రియ జరిగే విదంగా ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సంధ్య,సెంటర్ ఇంచార్జి బంగారి , మహేందర్ రైతులు మోకాళ్ళ ఆనంతరెడ్డి, బుగ్గ వెంకటేశ్ , బోబ్బల మధు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తేరాల శంకర్‌కు సన్మానం



**ప్రజాపక్షం ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధిగా నియమితులైన తేరాల శంకర్ ని శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, ములుగు రాజు, మిట్టపల్లి సతీష్, మిట్టపల్లి భాస్కర్, నర్సింలు, గడ్డం సందీప్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్‌రెడ్డి సేవలు మరువలేం



**ప్రజాపక్షం /భువనగిరిరూరల్ :** ఎల్ఐసి ఏజెంట్ల అభివృద్ధికి రవీందర్ రెడ్డి చేసిన సేవలు మరువలేమని లియాఫి సంఘం భువనగిరి అధ్యక్షులు కరకాల సుదర్శన్ తెలిపారు. స్వర్గీయ జనగామ రవీందర్ రెడ్డి యొక్క తృతీయ వర్ధంతిని స్థానిక ఎల్ఐసి కార్యాలయం భువనగిరిలో నిర్వహించారు. ముందుగా రవీందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి బ్రాంచ్ ఏజెంట్లు స్టాఫ్ మిత్రులు నివాళఅర్పించారు. అనంతరం బ్రాంచ్ ఆఫీస్ లో పనిచేస్తున్నటువంటి వర్కర్లకు ఆఫీస్ బాయ్స్ కు బట్టల జోనల్ నాయకుడు అన్నం వీరారెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు కరకాల సుదర్శన్, జోనల్ నాయకులు అన్నం వీరారెడ్డి, బ్రాంచి సెక్రెటరీ గుగులోత్ వెంకన్న, యూనియన్ డివిజన్ నాయకులు గద్దె నరసింహ, అబ్బగాని వెంకట్ ఎదునూరు మల్లేశం, పెంట చంద్రమౌళి బ్రాంచ్ మేనేజర్ సత్తయ్య అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వర రావు, అంజయ్య, ఆంజనేయులు శోకం మహేష్ బ్రాంచికి సంబంధించిన ఆఫీసర్ స్టాప్ యూనియన్ శ్రీమతి మాధురి సెక్రెటరీ వెంకటేశం దిలీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రానున్న సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గ ఎంపీగా గెలిపిస్తే చేనేత కార్మికుల సమస్యల పట్ల,సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్రంతో పోరాటం చేస్తానని పద్మశాలి ముఖ్య నేతలతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అ అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం జరిగిన పార్లమెంటరీ స్థాయి పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభంతో పాటు ఆయనను భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకశం టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ ఆధ్వర్యంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో నాయకులు చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను కార్మికుల అభ్యున్నతి కోసం సంక్షేమం కోసం కేంద్రం ద్వారా రావలసిన వివిధ రకాల సంక్షేమ పథకాలు కార్మికుల ఉపాధి కోసం చేపట్టబోయే హ్యాండ్లూమ్ పార్క్ పునః ప్రారంభం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ పార్క్ ను పోచంపల్లిలో ఏర్పాటు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల వంటి అంశాలపై మాట్లాడి గెలుపు కోసం చేనేత కార్మికులు పద్మశాలీలు సంపూర్ణ మద్దతు ఉంటుందని అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత మాది అని హామీ ఇచ్చినట్లు నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి వర్కింగ్ కమిటి కన్వీనర్ తడక రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ పాలాది యాదగిరి,రుద్ర చంద్రప్రకాష్ అంకం పాండు, గుండు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో పద్మశాలి నేతలు.

# టెయిల్‌పాండ్ నీటి విషయంలో ప్రభుత్వం స్పందించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి :** నది జలాలు, సాగు, తాగునీటి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ వ్యవహారం అని సూర్యాపేట ఎంఎల్ఎ, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం సూర్యాపేటలో విలేకరులతో మాట్లాడుతూ పదేళ్లుగా నిండుగా ఉంటూ నల్లగొండ, సూర్యాపేట జిల్లా తాగు, సాగు, విద్యుత్ అవసరాలను తీర్చే టెయిల్ పాండ్ చోరికి గురైందని, ఎటువంటి అనుమతులు లేకుండా టెయిల్ పాండ్ నీటిని ఆంధ్ర ప్రభుత్వం చోరి చేస్తే ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులకు, ఎంఎల్ఎ లకు సోయిలేదన్నారు. 2014 పరిస్థితులు పునరావృతం అయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. కెసిఆర్ పారద్రోలిన ఫ్లోరోసిస్ మహమ్మారిని తట్టి లేపేలా ప్రభుత్వ పనితీరు ఉందన్నారు. సమైఖ్యాంధ్ర పాలకుల తొత్తు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఓ ట్లు వేసినప్రజలు జిల్లా మంత్రులకు, నేతలకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. టెయిల్ పాండ్ ఎందుకు ఖాళీ అయింది, దానికి బాధ్యులు ఎవరో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాను ఏడారిగా మార్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. గత 60ఏళ్ల కృష్ణ జలాల విషయంలో మన హక్కులను కొట్లాడక జిల్లాను కరువు కొరల్లోకి నెట్టారని అన్నారు. హామీలకు మోసపోయి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే మత్తు నిద్రలో ప్రభుత్వం ఉందన్నారు. టెయిల్ పాండ్ నీటి చౌర్యానికి జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలే బాధ్యులని అన్నారు. టెయిల్ పాండ్ నీటి విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే మరో ప్రజా ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# క్యామ మల్లేశంను అధిక మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశంను అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 20న ఆత్మకూరు మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి శివాలయం వరకు 4000 మందితో క్యామ మల్లేశం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. 21వ తేదీన బొమ్మలరామారము, గుండాల, 22 నామినేషన్, 27వ తేదీన ఆలేరు, తుర్కపల్లి, 28వ తేదీన రాజపేట,మూటకొండూరు, 29వ తేదీన యాదగిరిగుట్ట మండలంలో రోషూ ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వారి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ,15000 రైతుబంధు, కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం ఇస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను వదిలేసిందని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వరి కొనుగోలు ఏర్పాటుచేసిన, ధాన్యం కొనుగోలు జరగడం లేదని, లారీల, గన్ని బ్యాగుల కొరత ఉందన్నారు. మూడు రోజులకోసారి లారీలు రావడంతో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు జరగడంలేదని ఆయన ఆరోపించారు. వెంటనే ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య, మండల నాయకులు పంజాల వెంకశం, పి. పూర్ణచందర్ రాజు, సోలిపురం అరుణ, నాయిని నరసింహారెడ్డి, నాతి రాజు, మల్లెల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి ;** భువనగిరి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు బలైన విద్యార్థి మరణాన్ని హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, దళిత రత్న బుర్రి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన ఆరవ తరగతి విద్యార్థి చిన్న లచ్చి ప్రశాంత్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడుస్తున్నా ఇంత వరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. బీద కుటుంబాల పిల్లలు చదువుకునే ఇలాంటి హాస్టళ్లను సక్రమంగా నిర్వహించాలని ఆయన కోరారు. ప్రశాంత్ కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, మరణానికి కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కమిటి పక్షాన ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యుత్ బిల్లుల వసూళ్ళు ఆపాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** గృహజ్యోతి పథకానికి అర్హులైన విద్యుత్ వినియోగదారుల నుండి విద్యుత్ బిల్లులు వసూలు చేయడం ఆపాలని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మండవ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సగంమందికే గృహజ్యోతి పథకం అందిస్తూ మోసపూరిత పథకాలను పెట్టి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని యువతకు పిలుపునిచ్చారు.రానున్న నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## జిల్లా జడ్జిని కలసిన బార్ అసోసియేషన్ సభ్యులు



**ప్రజాపక్షం/కోదాడ :** ఇటీవల నూతనంగా ఎన్నికైన కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం సూర్యాపేట జిల్లా కోర్టులో జడ్జి ఎస్.రాజగోపాల్‌ను కలిశారు.ఈ సందర్భంగా కోదాడలో నూతన కోర్టు భవనం సముదాయ నిర్మాణ పనులను, పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన శోచాలయాలు త్వరగా నిర్మాణం చేపట్టాలని, సబ్ కోర్టుకు కావాల్సిన మౌలిక సదుపాయాలైన ఏసీ, కూలర్స్, ఫర్నీచర్‌ను కావాలి కోరారు.కాగా జిల్లా జడ్జి స్పందించి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఆర్‌కె మూర్తి,ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు, ప్రధానకార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి,సరికొండ హనుమంతరాజు,కోడూరి వెంకటేశ్వరరావు,మంద వెంకటేశ్వర్లు,హేమలత, దొడ్డ శ్రీధర్, సామా నవీన్, షేక్ నాగుల్‌పాషా, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## ముమ్మరంగా గుర్రప్ప జాతర ఏర్పాట్లు

**ప్రజాపక్షం/నడిగూడెం :** మండలంలోని రామాపురం ఊర చెరువు వద్ద ఉన్న పురాతన ఊడల మర్రిచెట్టు వద్ద నూతనంగా నిర్మించిన బాల గుర్రప్పస్వామి, గంగమ్మ, చౌడమ్మ, శ్రీకృష్ణ, లక్ష్మి , సరస్వతీ, నందీశ్వరుడు, పోతురాజుల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 24 నుండి 26 వరకు జరుగుతుందని దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి టిటిడి ఆలయ అర్చకుల శిష్యబృందం, వేర్వేరు ప్రాంతాల నుండి వచ్చిన వేదపండితుల సమక్షంలో ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఏప్రిల్ 26న స్థిర ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం అన్నారు. శుక్రవారం భద్రచలం పర్యటన తిరుగు ప్రయాణంలో క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్‌తో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై సమీక్షించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ విద్యాశాఖ ద్వారా జరిగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మినహాయింపు ఇచ్చిందని, జిల్లాలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన 536 పాఠశాలల్లో 59 పాఠశాలల పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 337 పాఠశాలల్లో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడిని కలిసిన రైతు సంఘం నాయకులు

**ప్రజాపక్షం ఆలేరు :** సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములను ఆలేరు మండలం పల్ గూడెం గ్రామానికి చెందిన రైతు సంఘం జిల్లా నాయకులు బండ శ్రీనివాస్ భువనగిరిలో మర్యాదపూర్వకంగా కలిసి సిపిఎం పార్టీ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థి మృతి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఈనెల 17న భువనగిరి గురుకుల పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థి కల్తీ ఆహారం తిని చనిపోవడం చాలా బాధాకరం అని ఇది ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లనే బాలుడు ప్రశాంత్ మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆయన అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఇలాంటి సంఘటనలు పేదలను విద్యా రంగానికి దూరం చేయడమే తప్ప ఇంకా మరేది కాదని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి నిర్లక్ష్యపు ఘటనలు మళ్లీ మళ్లీ పునరావృతం అవుతూనే ఉన్నాయని పేదలు ఉన్నత చదువులు దూరం చేయడానికి అధికారులు ప్రభుత్వం పూనుకొని ఉన్న పరిస్థితి కనబడుతుందని విమర్శించారు. ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనను ఖండిస్తూ ఆ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు వెంకష్ కుక్క. బిక్ష పతి. సుక్క బాబు. బాలయ్య శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా శ్రీరామ పట్టాభిషేకం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భూదాన్ పోచంపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమం ఘనంగా శోభాయమానంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్వామివారికి ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలను ధరించి పట్టాభిషేక మహోత్సవాన్ని కనుల పండువగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు కడవేరు వెంకష్, కాంగ్రెస్ నాయకులు భారత వాసుదేవ్, దేవాలయ ఉపాధ్యక్షుడు భోగ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీత కృష్ణ, సహాయ కార్యదర్శి ముసునూరి యాదగిరి, కోశాధికారి దోర్నాల కరుణాకర్, ధర్మకర్తలు మిరియాల వెంకష్, రవ్వ లక్ష్మణ్, సకినాల జయమ్మ, వలం దాస్ శోభ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన తిరుకల్యాణ మహోత్సవములు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి ఆలయం నందు అధ్యయన తిరుకళ్యాణ మహోత్సవములు శుక్రవారం ప్రారంభమయ్యాయి.మహోత్సవములలో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారి సుప్రభాతం, సేవా కాలం, తోళక్కం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలోఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణ్‌రావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు,మనోహరాచార్యులు,శ్రీనివాస చార్యులు,శేషాచార్యులు, లక్ష్మీ నాదాచార్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, నరసింహారావు, గురవయ్య, బత్తిని వీరబాబు, పార్లపబోయిన గంగయ్య, వేముల నరసింహారావు, మేరిగ కవిత, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అవకాశవాదులను, మతోన్మాదులను ఓడించాలి



**ప్రజాపక్షం/మోత్కూర్ :** ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాదులను, మతోన్మాదులను ఓడించి, ప్రజల సమస్యలపై పోరాడుతున్న ఎండీ జాహంగీర్ ను గెలిపించాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కోరారు. మోత్కూర్ మండలం పాటిమట్ల సిపిఎం పార్టీ గ్రామశాఖ సమావేశం రచకొండ కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో పోటీచేస్తున్న బూర్జువాపార్టీల నాయకులు, ప్రజా సమస్యలపై ఎలాంటి పోరాటాలు చేసిన వారు కాదని అన్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం మె పాకులాడుతున్నారని, ప్రజలను మభ్యపెట్టి,డబ్బులతో గెలవాలనే వారికి ప్రజలు తగిన రీతిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ, పరిస్కారం కోసం, ప్రజలను చైతన్యం చేస్తున్న, ప్రజల నాయకుడు ఎండీ జాహంగీర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనం శాంతి కుమార్, కార్యదర్శి రాచకొండ కనకయ్య, కురిమిటి యాదయ్య, బండి రవి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పదిసీట్లు గెలుస్తుంది : మాజీ మంత్రి



**ప్రజాపక్షం/తుంగతుర్తి(అర్వపల్లి) :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ సర్వే చూసిన బిఆర్ఎస్ పార్టీ అనూహ్యంగా పదిసీట్లు గెలుస్తుందని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, భువనగిరి ఎంపి బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ లు అన్నారు. శుక్రవారం మాజీ ఎంఎల్ఎ గాదరి కిషోర్ నేతృత్వంలో అర్వపల్లి యోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రోడ్‌షోలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లో తన్నులాటలు ఎక్కువై ఒకరికొకరు గుద్దుకుంటారని, వాళ్లకు వాల్లే వెన్నుపోటు పొడుచుకుంటారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ లేకుండా చేయడం ఎవరి తరం కాదని, చంద్రబాబు లాంటి రాక్షసులను తన్ని తరిమేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని అన్నారు. పాలన చేయడమంటే తప్పించుకుని తిరుగుతున్న దద్దమ్మ రేవంత్‌రెడ్డి అని అన్నారు. కెసిఆర్ బస్సు యాత్రలో వార్ వన్‌సైడ్ అవుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన కరువు తాండవం చేస్తున్నదని, నీళ్లు ఇవ్వడమంటే కాంగ్రెస్ నాయకులు తప్పించుకుని తిరుగుతున్నారని అన్నారు. యోదుల్లాంటి నాయకులకు కెసిఆర్ టిక్కెట్లు ఇచ్చారని, ప్రజల్లో స్పందన చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. మాస్ లీడర్, బలహీన వర్గాల నాయకుడు క్యామ మల్లేష్ నిర్మలమైన మనస్సు గల వారని, అందరిని అక్కున చేర్చుకుని బారీ మెజార్టీతో గెలిపించాలని జగదీష్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎంఎల్‌ఎలు గాదరి కిషోర్‌కుమార్, బూడిద బిక్షమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 24న మధుమేహ వ్యాధికి ఉచిత మందు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఈనెల 24న మధుమేహ వ్యాధికి ఉచిత మందు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బోధిధర్మ ఆయుర్వేద వైద్య పీఠం వ్యవస్థాపకులు పండిట్ శ్రీనివాస్ పండిట్ శ్రీనివాస్ గురూజీ తెలిపారు. శుక్రవారం స్థానికంగా సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదొద్దీన్‌తో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహ వ్యాధితో బాధపడే వారికి ఉచితంగా వైద్యం చేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. వీర రాఘవన్ వర్ధంతి రోజు ఈ మందు పంపిణి చేస్తామన్నారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ దగ్గర బుధ, గురు, శుక్రవారాల్లో, హైద్రాబాద్‌లోని తన కార్యాలయంలో శని, ఆది, సోమవారాల్లో మందు పంపిణి చేస్తామన్నారు. తన వైద్యానికి సహకరించిన జనమైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ మునీర్ చేతుల మీదుగా ఈ మందు పంపిణి చేస్తామన్నారు. 90రోజుల పాటు ఈ మందు వాడినట్లయితే షుగర్ కంట్రోల అవుతుందన్నారు. ప్రస్తుతం లక్ష డోసులు తయారు చేశామన్నారు. అవకాశాన్ని మధుమేహ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో సిబ్బంది శివ లింగం, రాము పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/చివ్వెంల :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పి సిఇవో అప్పారావు అన్నారు. శుక్రవారం మండలంలోని చందుపట్ల, అక్కలదేవిగూడెం, చివ్వెంల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం సేకరణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలను తీసుకవచ్చి మద్దతు ధర పొందాలన్నారు. సేకరించిన ధాన్యం, ధాన్యం మిల్లులకు పంపించిన ధాన్యం వివరాలను ట్యాబ్‌లు పరిశీలించారు. అనంతరం చందుపట్లలో హరితహారంలో భాగంగా శుక్రవారం గ్రీన్‌డే సందర్భంగా మొక్కలకు నీరుపోశారు. ఈ కార్యక్రమంలో డిపివో పద్మ, ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో గోపి, అగ్రికల్చర్ ఆఫీసర్ అశకుమారి, ఏపీఎం శారధ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి



**ప్రజాపక్షం/మోత్కూర్ :** బూతు స్థాయి నుండి అందరూ సమన్వయంతో పనిచేసి, భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తుంగతుర్తి అసెంబ్లీ కన్వీనర్ కాప రవికుమార్ అన్నారు. శుక్రవారం మోత్కూర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి బూతుకు ఎన్నికల అయ్యేలోపు ఓటర్లను మూడుసార్లు కలిసి, ప్రతి బూతుకు 350 ఓట్లు తక్కువ కాకుండా చూడాలని బూత్ అధ్యక్షులను కోరారు. అందరు కష్టపడి పని చేసి భారీ మెజార్టీతో గెలిపియాలని అన్నారు. పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు నాగార్జున రెడ్డి. దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, నియోజక వర్గ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, మోత్కూర్ మండల అధ్యక్షులు డిటి సందీప్, అడ్డగూడూరు అధ్యక్షులు సైదులు,నాయకులు సజ్జనం మనోహర్. గుదే మధుసూదన్, నర్సింగ్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన నేతలు



**ప్రజాపక్ష సంస్థాన్‌నారాయణపురం :** మండలం జనగాం గ్రామానికి చెందిన అమరజీవి శనిగల ఎల్లయ్య కుమారుడు సురేష్ గౌడ్ వివాహం శుక్రవారం సంస్థాన్‌నారాయణపురంలో జరిగింది. ఈ వివాహానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, నల్గొండ సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య,వెంకశ్వర్లు,సిపిఐ మండల కార్యదర్శులు దుబ్బాక భాస్కర్, పల్లె శేఖర్ రెడ్డి లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## మట్టయ్యను ఎంపిగా గెలిపించండి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం అలుపెరుగని పోరాటం చేస్తున్న బీఎల్ఎఫ్ బలపరిచిన ఎంసీపీఐయూ పార్లమెంట్ అభ్యర్థి వస్కుల మట్టయ్యను గెలిపించాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోన ర్యాలి నిర్వహించి నామినేషన్ దాఖలకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న తనను ఎంపీగా గెలిపించినట్లయితే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో వరికుప్పల వెంకన్న, నజీర్, సైదమ్మ, ఏపూరి సోమన్న, పోతుగంటి కాశి, భరత్, కిరణ్, అనిల్, చంద్రకళ, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసితో ఉన్న రిజర్వేషన్ను వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం ఆలేరు :** ఎన్సిసి తో విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉంటుందని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామ సుందరి ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు సంవత్సరాల ఎన్సిసి కోర్స్ విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ఈ రెండు సంవత్సరాల కాలంలో డ్రిల్ ఆయుధాల వినియోగం యాప్ లోడింగ్ అంశాలతో శారీరక మానసిక వికాసం దేశభక్తి నాయకత్వ లక్షణాలు జీవన నైపుణ్యాలు పెంపొందించామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్మీ అధికారి అవల్దార్ ఉమేష్ ఉపాధ్యాయులు సోమరాజు హరినాథ్ రెడ్డి యోగేశ్వరరావు మురళి శేఖర్ సాంబశివ కాజా అలీ నవీన్ రవి వేణు కవిత విజయలక్ష్మి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నియామకం

**ప్రజాపక్షం /మోటకొండూర్ :** యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా యెంపల్ల ఎల్లారెడ్డిని నియమిస్తూ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ నియామక పత్రం అందజేశారు.తన నియామకం కోసం సహకరించిన మోటకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డికు ,భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకశ్వర్ కు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శిరబోయిన మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ మూటకొండూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి మహేందర్ రెడ్డి చందపల్లి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపి అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

**ప్రజాపక్షం/ రామన్నపేట :** మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని బీజేపీ సీనియర్ నాయకులు కూనూరు సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కమలం గుర్తుకు ఓటు వేసి మూడవసారి నరేంద్రమోడిని ప్రధానమంత్రిని చేయాలని సింగిల్‌విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరచారి కోరారు. కార్యక్రమంలో కట్కూరి భిక్షపతి, కొమ్ము యాదయ్య, సిందం లింగయ్య, సుర్వి హరిబాబు, చిన్నపాక స్వామి, కట్కూరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన చిత్తలూరు,వంగమర్తి గ్రామస్తులు



**ప్రజాపక్షం/ శాలిగౌరారం :** మండల పరిధిలోని చిత్తలూరు గ్రామం నుండి 30 మంది, వంగమర్తి గ్రామం నుండి దాదాపు 15 మంది శాలిగౌరారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జమ్మూ రమేష్ , సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, రాచమల్ల శ్రీను ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. అనంతరం పార్టీలు చేరిన సభ్యులు మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లె రాములు, గిరిగాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మృతిపై విచారణ జరిపించాలి



**ప్రజాపక్షం /భువనగిరిరూరల్ :** విద్యార్థుల మృతిపై విచారణ జరిపించాలని, వారికి న్యాయం చేయాలని SC,ST,BC హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. భువనగిరి ప్రభుత్వ ఎస్సీ గురుకులా హాస్టల్లో మృతి చెందిన ఘటనలపై విచారణ జరిపించాలని SC ముఖ్య కార్యదర్శి ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ ను సెక్రటేరియట్లో SC,ST,BC హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో కించపత్రం అందజేశారు. భువనగిరి ఎస్సీ హాస్టల్లో కలుషిత ఆహారం తిని మృతి చెందిన ప్రశాంత్, అలాగే రెండు నెలల క్రితం ఎస్సీ హాస్టల్లో చనిపోయిన భవ్య, వైష్ణవి, 1 ఇయర్ క్రితం చనిపోయిన మనోహర్ ఇలా యాదాద్రి జిల్లాలో మూడు సంవత్సరాల వ్యవధిలో 9 మంది విద్యార్థుల మరణాలపై విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా SC సంక్షేమ శాఖ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మహేష్, నాయకులు చిట్టిపాక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార సభను విజయవంతం చేయాలి : మంత్రి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ఈ నెల 21న పట్టణంలోని రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించే కాంగ్రెస్ ఎంపి ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు.శుక్రవారం మంత్రి ఉత్తమ్ ప్రచార సభ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి ఎన్నికల ప్రచా సభకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే నల్లగొండ ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందనున్నారని తెలిపారు.ఎంపి ఎన్నికల ప్రచార సభకు నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త హాజరు కావాలని కోరారు.మంత్రి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్, టిపిసిసి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు,మంజూనాయక్, కౌన్సిలర్లు యరగాని గురవయ్య, కుంట సైదులు, కాంగ్రెస్ నాయకులు సుంకరి శివరాం, మంజూనాయక్ , మజీద్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రథోత్సవ వేడుక



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలో గురువారం పాత ఊరు అభయ ఆంజనేయస్వామి దేవాలయం నుండి రథోత్సవంను ప్రారంభించి పట్టణంలోని పురవీధుల గుండా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీ రామ నవమి అనంతరం ఈ రథోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. రథోత్సవంకు అడుగడుగున ప్రజలు బిందెలతో నీరు పోసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, విద్యుత్ సరఫరా నిలిపివేసి పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ నవమి ఉత్సవ కమిటి సభ్యులు పసునూరి యుగేందర్ రెడ్డి, నీల లక్ష్మ య్య, మైళ బుచ్చిరెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపిపి నల్లగాసు జాన్‌యాదవ్, తిరందాసు కృష్ణయ్య, వడ్త్య దేవేందర్‌నాయక్, రైబస మాజీ అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, మారం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి జగన్, పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్‌పటేల్, కైసార్‌ఖాన్, ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్, కోశాధికారి ఆంజనేయులు, పురోహితులు పాల గణపతి శర్మ, పాల సదాశివశర్మ, దేరం జయప్రకాష్‌శర్మ, గంటసాల శివప్రసాద్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ కనుమరుగు అవుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. త్రిపురారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ మార్కెట్ ఛైర్మన్ బహునూతల నరేందర్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం స్థానిక రాజీవ్‌భవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అనుకూలంగా ఉన్నాయని, దాని ఫలితంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి భారీగా కాంగ్రెస్‌లోకి వలసలు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టి ఐదు న్యాయ గ్యారెంటీలు పేదలకు పెద్దపీట వేసేలా ఉన్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, పెద్దదేవులపల్లి ఎంపీటీసీ అంబటి రాము, పసుల శ్రీకాంత్, సింగం ముత్తయ్య, గాలి మల్లేష్, రామయ్య, సోమన్న, రాజు, రవి, చాంద్‌పాషా, సురేష్, రవి, వెంకటేశ్వర్లు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/ మాడుగులపల్లి :** మండలంలోని చెరువుపల్లి గ్రామంలో బిజెపి నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, మాడుగులపల్లి మండల కార్యదర్శి ఇటుకల జాన్ రెడ్డి ,మర్రి నాగరాజు, బూత్ అధ్యక్షులు వీరబోయిన సైదులు యాదవ్, చిమట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యెల్లంల సంజీవరెడ్డి



**ప్రజాపక్షం /మోటకొండూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాయి కన్వెన్షన్ లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి వంశీచంద్ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి సిరబోయిన మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ఏకు సుమన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంతుల భూపాల్ ,యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ వైస్‌చైర్మన్ మోహన్‌రెడ్డి కుమారుడి పెళ్లికి హాజరైన ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భువనగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి సోదరుడు పోచంపల్లి పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి కుమారుడి పెళ్లికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శామీర్ పేట తిమ్మాయిపల్లి యస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో జరిగిన వివాహ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డితో పాటు ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి జెడ్పీటిసి కోట పుష్పలత మల్లారెడ్డి పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు, జిల్లా,మండల ముఖ్య ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొని కొత్త జంటను ఆశీర్వదించి దీవించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్కులింగ స్వామి,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి,కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీశైలం,బద్దం రాజేశ్వర్, టింగిల్ కార్ వెంకష్, రావుల జంగయ్య, ఉప్పునూతల వెంకశం, మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,శ్రేణులు అభిమానులు తదితరులు భారీగా ఈ వివాహానికి హాజరయ్యారు.